నేడు జీహెచ్ఎంసీలో ప్రజావాణి

కేపీహెచ్‌బీకాలనీ, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి): జీహెచ్ఎంసీ కూకట్‌పల్లి, మూసాపేట్ సర్కిల్ కార్యాలయాలతో పాటు కూకట్‌పల్లి జోనల్ కార్యాలయంలో నేడు ప్రజావాణి నిర్వహిస్తున్నారు. సోమవారం ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు కాలనీలు, బస్తీల్లో నెలకొన్న సమస్యలను నేరుగా అధికారులను కలిసి రాతపూర్వకంగా తెలియజేయవచ్చు. సర్కిల్ కార్యాలయాల్లో పరిష్కారం కాని వాటి గురించి జోనల్ కార్యాలయంలో ఫిర్యాదు చేసి పరిష్కారం కోరవచ్చు. ఆయా కార్యాలయాల్లో జరిగే ప్రజావాణిలో డిప్యూటీ కమిషనర్లు, జోనల్ కమిషనర్‌తో పాటు సంబంధిత అధికారులు అందుబాటులో ఉంటారు.

కాంగ్రెస్ పార్టీలో పలువురి చేరిక



పార్టీలో చేరుతున్న వారికి కండువాలు కప్పి ఆహ్వానిస్తున్న బండి రమేష్

హైదర్‌నగర్, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి): ఫతేనగర్ డివిజన్ అమృత నగర్ తండాకు చెందిన పలువురు ఆదివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి పార్టీ కూకట్‌పల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి బండి రమేష్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ.. సీఎం రేవంత్‌రెడ్డి చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చూసి పలువురు పార్టీలో చేరుతున్నారన్నారు. అనంతరం ఆయన తండాలో పర్యటించి స్థానికంగా ఉన్న సమస్యలను తెలుసుకున్నారు. ఏ చిన్న సమస్యఉన్నా తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో నాయకులు నాగిరెడ్డి, లక్ష్మయ్య, గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, శివచౌదరి, అబ్దుల్ బాకీ, సాయిబాబా, హరిప్రసాద్‌నాయుడు, ఎజాజ్, నాయకులు పాల్గొన్నారు.

కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు

కేపీహెచ్‌బీకాలనీ, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు (కిలో, రూపాయల్లో) ఇలా ఉన్నాయి. టమోటా 43, వంకాయ 40, బెండకాయ 55, పచ్చి మిర్చి 45, బజ్జి మిర్చి 55, కాకరకాయ 45, బీరకాయ 38, క్యాబేజీ 21, బీన్స్ 45, క్యారెట్ 60, గోబి పువ్వు 30, దొండకాయ 40, చిక్కుడు కాయ 65, గోరు చిక్కుడు 55, బీట్‌రూట్ 33, క్యాప్సికం 65, ఆలుగడ్డ 23, కీర 18, దోసకాయ 25, సొర 28, పొట్లకాయ 25, కంద 40, ఉల్లిపొరక 35, ఉల్లిగడ్డ 20, మామిడి కాయ 15-20, అరటికాయ 8-10, చామగడ్డ 26, ముల్లంగి 6-8, చిలగడ దుంప 40, గుమ్మడికాయ 50, నిమ్మకాయలు 16-20, మునగ కాయలు 18-20, పచ్చిబఠాణి 40, బొప్పాయి 40, పుట్టగొడుగులు 45, ఎండు మిర్చి 160, అల్లం 100, వెల్లుల్లి 160, చింతపండు 180, పండు మిర్చి 80, ఉసిరి 100, కరివేపాకు 80, పర్వల్ రూ.65, పల్లికాయ 70, లోబా 40, ఆ కాకరకాయ 105. పైన పేర్కొన్న ధరలు ఈ రోజు ఉదయం 9.30 గంటల వరకు అందుబాటులో ఉంటాయి.

కనుల పండువగా అయ్యప్పస్వామి మహాపడిపూజ



పడిపూజ మహోత్సవంలో పాల్గొన్న గురుస్వాములు

కేపీహెచ్‌బీకాలనీ, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి): అయ్యప్ప నామస్మరణలతో కేపీహెచ్‌బీ నాలుగోఫేజ్ మారుమోగింది. సిద్ధివినాయక భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆలయ ప్రాంగణంలో ఆదివారం గురుస్వాములు కల్యాణ్ వర్మ, శేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో అయ్యప్ప మహా పడిపూజ నిర్వహించారు. వెంకటరామయ్య గురుస్వామి పూజను ప్రారంభించారు. గుడివాడ బ్రదర్స్ భజనలు ఆకట్టుకున్నాయి. అయ్యప్ప మాలధారులతో పాటు భక్తులు అధిక సంఖ్యలో హాజరై పడిపూజ మహోత్సవాన్ని కనులారా వీక్షించి భక్తితో పరవశించిపోయారు. స్వామియే శరణం అయ్యప్ప అంటూ ఆలపించిన గీతాలు భక్తులను అలరించాయి. స్వాములకు మధ్యాహ్నం భిక్ష, భక్తులకు అన్న సమారాధన చేశారు. ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి కోదండ రామయ్య, శ్యాంచందర్, అప్పారావు, లింగమూర్తి పాల్గొన్నారు.

లక్ష్మీపేటలో..

హైదర్‌నగర్, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి): మూసాపేట్ లక్ష్మీపేటలోని చిన్నారావు నివాసంలో అరుణ్‌గురుస్వామి ఆధ్వర్యంలో ఆదివారం అయ్యప్ప స్వామి మహాపడిపూజ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వడ్డేపల్లి రాజేశ్వరరావు గురుస్వామి హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ.. అయ్యప్పస్వామి పడిపూజ భక్తిలో నిబద్ధతను తెలియజేస్తుందని, మనసుకు ప్రశాంతతను ఇస్తుందన్నారు.

హైడ్రా కమిషనర్ అవాస్తవాలు చెబుతున్నారు

- హనుమాన్ ఆలయ స్థాన చలనానికి అంగీకరించలేదు
- సియెట్ నివాసితుల అసోసియేషన్ అధ్యక్షుడు సదానందం

హైటెక్‌సిటీ, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి): గుట్టల బేగంపేట్‌లోని సున్నం చెరువు వద్ద ఉన్న హనుమాన్ ఆలయం స్థాన చలనానికి తాము అంగీకరించినట్లు హైడ్రా కమిషనర్ చెప్పిన దాంట్లో వాస్తవం లేదని, ఆయన అబద్ధాలు చెబుతున్నారని సియెట్ నివాసితుల అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ సదానందం అన్నారు. ఈ మేరకు ఆయన ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. హనుమాన్ ఆలయం స్థాన చలనంపై హైడ్రా కమిషనర్ రంగనాథ్ తమతో సంప్రదించలేదన్నారు. సమస్యలపై ఆయనను కలిశామని ఆ ప్రకటనలో తెలిపారు.

స్కాలర్‌షిప్ అందజేత



భారత్ వికాస్ పరిషత్ ఆధ్వర్యంలో ఆదివారం కూకట్‌పల్లిలో వితంతు తల్లులకు వారి పిల్లల చదువు కోసం రూ.5వేల చొప్పున 165 మందికి స్కాలర్‌షిప్స్ అందజేసినట్లు సంస్థ సంయుక్త కార్యదర్శి పసుపులేటి నరేంద్ర కృష్ణ తెలిపారు.

- కేపీహెచ్‌బీకాలనీ, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి)

నకిలీ సర్టిఫికెట్లు తయారు చేస్తున్న ముఠా అరెస్టు

నార్సింగ్, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి): నార్సింగ్ పోలీస్ స్టేషన్ పరిధిలో నకిలీ విద్యా సర్టిఫికెట్లు తయారు చేసి విక్రయిస్తున్న ఓ గ్యాంగ్‌ను నార్సింగ్ పోలీసులు ఆదివారం అదుపులోకి తీసుకున్నారు. పోలీసులు, విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం... మీర్జా అక్తర్ అలీ బేగ్ అలియాస్ అస్లాం, మహ్మద్ ఆజాజ్ అహ్మద్, వడ్డేపల్లి వెంకట్‌సాయి, విస్తాలా రోహిత్ కుమార్, సత్తూరి ప్రవీణ్ నకిలీ సర్టిఫికెట్‌లను తయారీ చేయడం పనిగా పెట్టుకున్నారు. నార్సింగ్ చింతచెట్టు ప్రాంతంలో పహారా ఏర్పాటు చేసి, నకిలీ సర్టిఫికెట్లను కస్టమర్లకు ఇవ్వడానికి వచ్చిన ఐదుగురు వ్యక్తులను పట్టుకున్నారు. ఆ సమయంలో వారి నుంచి ఎస్ఆర్ఎం యూనివర్సిటీ, బెంగళూరు సిటీ యూనివర్సిటీ పేర్లతో ఉన్న నకిలీ డిగ్రీ సర్టిఫికెట్లు, మెమోలు, ట్రాన్స్‌ఫర్ సర్టిఫికెట్లు, బోనాఫైడ్ సర్టిఫికెట్లు, ఇతర నకిలీ రికార్డులు, సెల్‌ఫోన్‌లను స్వాధీనం చేసుకున్నారు. ఈ గ్యాంగ్ డబ్బుల కోసం నకిలీ, విద్యా సర్టిఫికెట్లు తయారు చేసి ప్రజలను మోసం చేయడం పనిగా పెట్టుకుంది. వీరిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

అధ్వానంగా రహదారులు

- జంట సర్కిళ్ల పరిధిలో గుంతలమయంగా మారిన రోడ్లు
- గతంలో ఓ ప్రైవేట్ సంస్థ చేతిలో నిర్వహణ బాధ్యతలు
- గడువు తీరినా పునరుద్ధరించని ఉన్నతాధికారులు
- కొత్తవారికీ ఇవ్వని వైనం



బాలాజీనగర్ డివిజన్ బీఎస్ఎన్ఎల్ కార్యాలయం రోడ్డు



టెంపుల్ బస్టాపు నుంచి హౌసింగ్‌బోర్డు ఫంక్షన్ హాల్‌కు వెళ్లే మార్గంలో అధ్వానంగా ఉన్న రోడ్డు

కేపీహెచ్‌బీకాలనీ, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి): గుంతలమయంగా తయారైన రోడ్లకు మరమ్మతులు చేసేవారు కరువయ్యారు. 2019-24 మధ్య సీఆర్ఎంపీ (కాంప్రహెన్సివ్ రోడ్ మెయింటెనెన్స్ ప్రోగ్రాం) కింద రోడ్ల మరమ్మతు పనులను ఓ ప్రైవేట్ సంస్థ చూసేది. జీహెచ్ఎంసీ కూకట్‌పల్లి జోన్‌లో సదరు సంస్థ కాంట్రాక్ట్ గడువు ముగిసి ఏడాదవుతోంది. తర్వాత దాన్ని పునరుద్ధరించ లేదు. కొత్త వారికి ఇవ్వనూ లేదు. రోడ్ల బాగోగులు చూడాల్సిన జీహెచ్ఎంసీ ఇంజనీరింగ్ విభాగం సైతం పట్టించుకోవడం లేదు. దీంతో కూకట్‌పల్లి, మూసాపేట్ సర్కిళ్ల పరిధిలోని 11 వార్డుల పరిధిలో ప్రధాన మార్గాలు, వీధులు గుంతలు పడి, కంకర తేలి కనిపిస్తున్నాయి.

జంట సర్కిళ్ల పరిధిలో అధ్వానం..

జీహెచ్ఎంసీలో 2019లో ప్రభుత్వం సీఆర్ఎంపీ పేరుతో ప్రైవేట్ ఏజెన్సీలకు రోడ్ల నిర్వాహణ బాధ్యతలను అప్పగించింది. ఈ ప్రతిపాదన నగర వాసులకు కాస్త ఊరటనిచ్చిందనే చెప్పాలి. కూకట్‌పల్లి సర్కిల్‌లో బీటీ, సీసీ కలిపి 12 మార్గాలు 32కి.మీ, మూసాపేట్ సర్కిల్‌లో బీటీ, సీసీ కలిపి 9 మార్గాల్లో 15.5కి.మీ తొలి దశలో ఇచ్చారు. ఇదే ఉత్సాహంతో 2024లో మరోసారి ఫేజ్-2 కింద కూకట్‌పల్లిలో 12 మార్గాల్లో బీటీ, సీసీ కోసం 17.8 కి.మీ, మూసాపేట్ సర్కిల్‌లో 11 మార్గాల్లో బీటీ, సీసీ కోసం 13.7 కి.మీ ప్రతిపాదనలను జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయానికి నివేదించారు. అసలు ఫేజ్-1 లో ఉన్న రోడ్ల బాగోగుల గురించే పట్టించోని బల్దియా ఉన్నతాధికారులు.. ఫేజ్-2 ప్రతిపాదనలను కనీసం పరిగణలోకి కూడా తీసుకున్నట్లు లేదు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో తీసుకున్న నిర్ణయాలను కాంగ్రెస్ ప్రభుత్వం ఆమోదించేందుకు ఇష్టపడటం లేదని తెలిసింది. కొత్త కాంట్రాక్ట్ ఏజెన్సీలను నియమించే అధికారం ఉన్నా ఆ దిశగా చొరవ తీసుకోకపోవడంతో ఏడాది కాలంగా రోడ్ల నిర్వాహణ లేక అధ్వానంగా తయారయ్యాయి. జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయం నుంచి ఏజెన్సీకి ఇవ్వాలా? ఇంజనీరింగ్ విభాగం చూడాలా అన్నది తేల్చకుండా నెలల కొద్దీ నిర్ణయం పెండింగ్‌లోనే ఉందని అధికారులు చర్చించుకుంటున్నారు. దీంతో ఏం చేయాలో పాలుపోక జంట సర్కిళ్ల పరిధిలోని ఇంజనీర్లు తలలు పట్టుకుంటున్నారు.

రూ.35 లక్షలతో ఏం చేస్తారు?

గతంలో మేఘా సంస్థ నిర్వహణ బాధ్యతలు చూసిన రోడ్లు కాస్త ఫర్వాలేదు కానీ తర్వాత బల్దియాకు పంపించిన మార్గాలే ఇప్పుడు గుంతలు, కంకర తేలి కనిపిస్తున్నాయి. ఒక్కో సర్కిల్‌కు రూ.కోట్లు వెచ్చించాల్సి ఉన్నా తాత్కాలికంగా ఓ సర్కిల్‌కు రూ.35లక్షలు కేటాయించి చేతులు దులుపుకున్నారన్న విమర్శలు ఉన్నాయి. కూకట్‌పల్లి సర్కిల్‌లో హైదర్‌నగర్, ఆల్విన్ కాలనీ, వివేకానందనగర్, కూకట్‌పల్లి, బాలానగర్, ఓల్డ్‌బోయిన్‌పల్లి డివిజన్లు ఉండగా.. మూసాపేట్ సర్కిల్‌లో కేపీహెచ్‌బీ కాలనీ, బాలాజీనగర్, అల్లాపూర్, మూసాపేట్, ఫతేనగర్ డివిజన్లు ఉన్నాయి. వీటిల్లో సింహభాగం ఫేజ్-2 కింద ప్రతిపాదించిన మార్గాల్లో ఉన్న బీటీ, సీసీని తొలగించి పునరుద్ధరించాల్సి ఉంది. కానీ ప్రస్తుతం జీహెచ్ఎంసీ కేటాయించిన నిధులు మరమ్మతులకు కూడా సరిపోవని ఇంజనీర్లు అంటున్నారు. నిధుల విడుదలను బట్టి ప్రాధాన్య క్రమంలో రోడ్ల నిర్వహణ చేపడతామని చెబుతున్నారు. జంట సర్కిళ్ల పరిధిలో గృహ నిర్మాణాలు వేగంగా పుట్టుకొస్తున్నాయి. ఆయా ప్రాంతాల్లో కొత్త రోడ్లు వేయాల్సి ఉన్నా.. ఉన్న వాటిని సరిచేయడానికే నిధులు లేక అధికారులు నానా తంటాలు పడుతున్నారు.

> **ప్రతిపాదనలు పంపించాం**
>
> సీఆర్ఎంపీ ఆమోదం కోసం కూకట్‌పల్లి, మూసాపేట్ సర్కిళ్ల పరిధిలోని రోడ్లను ఫేజ్-2 కింద పంపించాం. కానీ వారు ఇంత వరకు ఆమోదం తెలపలేదు. దీంతో మళ్లీ మేమే పాడయిన రోడ్లను పునరుద్ధరించేందుకు సిద్ధమవుతున్నాం. ఇప్పటికే సర్కిళ్ల వారీగా వివరాలు తెప్పించుకున్నాం. ప్యాచ్ వర్క్‌లతో పాటు బాగా దెబ్బతిన్న చోట పూర్తిగా తొలగించి కొత్తది వేసేలా ప్రణాళికలు రూపొందిస్తున్నాం.
>
> *- చిన్నారెడ్డి, ఎస్ఈ, జీహెచ్ఎంసీ కూకట్‌పల్లి జోన్*

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి

కాంగ్రెస్ నేత బండి రమేష్



బండి రమేష్‌కు వినతిపత్రం అందజేస్తున్న వసంతనగర్ ఐడీపీఎల్ సొసైటీ అధ్యక్షుడు యర్రా నాగేశ్వరరావు

కేపీహెచ్‌బీకాలనీ, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి): ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారం కోసం కృషి చేస్తున్నానని కాంగ్రెస్ పార్టీ కూకట్‌పల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి బండి రమేష్ అన్నారు. ఈ మేరకు శనివారం రాత్రి కేపీహెచ్‌బీ డివిజన్ వసంతనగర్, సీబీసీఐడీ, డైమండ్ హిల్స్, ఎన్ఆర్ఎస్ఏ కాలనీల్లో అసోసియేషన్లు, స్థానిక ప్రజలతో ఆయన సమావేశమై సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తాగునీరు, భూగర్భ డ్రైనేజీ, విద్యుత్ దీపాలు, రాత్రి సమయాల్లో పోలీస్ పెట్రోలింగ్, సర్వీస్ రోడ్ల గురించి చెప్పగా.. పరిష్కారం కోసం వెంటనే చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఫోన్ చేసి చెప్పారు. ఇక గృహ నిర్మాణాలకు అనుమతులు నిరాకరించడం గురించి చెప్పగా దీనిపై కలెక్టర్‌ను కలిసి శాశ్వత పరిష్కారం చూపుతానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో భానుప్రకాష్, మధు, బాబురావు, సుధ తదితరులు పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి భూమిపూజ..

హైదర్‌నగర్, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి): మోతీనగర్ పరిధిలోని పాండురంగ నగర్‌లో ఆదివారం అయ్యప్పస్వామి దేవాలయ నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బండి రమేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. హిందూ సనాతన సంప్రదాయాన్ని కాపాడటంలో, పాటించడంలో అయ్యప్పస్వామి భక్తులు ముందుంటారన్నారు.

సత్యసాయి సేవలు వెలకట్టలేనివి

- అదనపు కలెక్టర్ కదిరవన్



సత్యసాయి బాబా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న అదనపు కలెక్టర్, అధికారులు

హైదరాబాద్ సిటీ, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి): సత్యం, ధర్మం, శాంతి కోసం పరితపించిన పుట్టపర్తి సత్యసాయి బాబా ప్రజలకు అందించిన సేవలు వెలకట్టలేనివి అని జిల్లా అదనపు కలెక్టర్ కదిరవన్ పలని అన్నారు. కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ఆదివారం సత్యసాయి జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు, ఉద్యోగులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అదనపు కలెక్టర్ మాట్లాడుతూ సత్యసాయి బాబా గొప్ప మానవతా మూర్తి అని, ఆయన ఆధ్యాత్మిక నాయకత్వం ప్రతి ఒక్కరికి స్ఫూర్తిగా నిలుస్తుందన్నారు. పేదల కోసం ఉచిత ఆస్పత్రులు, పాఠశాలలు, గ్రామీణ ప్రాంతాల్లో నీటి ప్రాజెక్టులను నిర్మించారని గుర్తుచేశారు. సత్యసాయి ఆశయసాధన కోసం ప్రతిఒక్కరూ కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి వెంకటాచారి, జిల్లా క్రీడాశాఖ అధికారి సుధాకర్, కలెక్టరేట్ ఇన్‌చార్జి ఏఓ విజయలక్ష్మి, అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

పెన్షనర్ల హక్కుల సాధనకు నిరంతర పోరాటం



సమావేశంలో పాల్గొన్న పెన్షనర్లు, సభ్యులు

ఖైల్‌కాలనీ, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి): పెన్షనర్ల హక్కుల సాధన కోసం నిరంతర పోరాటం సాగిస్తూ వారికి కనీస పెన్షన్ వచ్చేలా చేస్తామని తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు వైకుంఠరావు అన్నారు. బీహెచ్ఈఎల్ విద్యుత్‌నగర్‌లో ఆదివారం సర్వసభ్య సమావేశం నిర్వహించి విద్యుత్‌నగర్ శాఖకు నూతన కార్యవర్గం నియమించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెన్షనర్ల సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా విఫలమయ్యాయన్నారు. ఎన్నికల ముందు పెన్షనర్లకు ఇచ్చిన హామీలను ప్రభుత్వాలు విస్మరించినట్లు తెలిపారు. పెన్షనర్లకు అండగా ఉండి సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాటం చేస్తామన్నారు. సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రామారావు, డిప్యూటీ కార్యదర్శి ప్రభాకర్‌రావు, సభ్యులు వెంకట్‌రెడ్డి, నాయుడు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్‌నగర్ శాఖకు నూతన కార్యవర్గం..

పెన్షనర్స్ అసోసియేషన్ విద్యుత్‌నగర్ శాఖకు నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా దేవేంద్రాచారి, ప్రధాన కార్యదర్శిగా టి.ప్రభాకర్‌రావు, ఉపాధ్యక్షులుగా ఎం.సత్యనారాయణ, సి.కిషన్, మాణిక్యం, సుదర్శన్‌రెడ్డి, కోశాధికారిగా కె.జనార్దన్‌తో పాటు 14 మంది సభ్యులను ఎన్నుకున్నారు.



ఎన్‌సీసీ 78వ వార్షికోత్సవంలో కేడెట్స్‌తో కలిసి పాల్గొన్న మేజర్ జనరల్ అజయ్‌మిశ్రా, కమోడోర్ నర్సింగ్ సైలానీ



వార్షికోత్సవంలో గుర్రపు స్వారీ చేస్తున్న కేడెట్‌తో మాట్లాడుతున్న మేజర్ జనరల్ అజయ్‌మిశ్రా

ఘనంగా ఎన్‌సీసీ 78వ వార్షికోత్సవం

అల్వాల్, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి): ఎన్‌సీసీ ఆంధ్రప్రదేశ్, తెలంగాణ డైరెక్టరేట్ ఆధ్వర్యంలో ఆదివారం మెహదీపట్నం గారిసన్ గ్రౌండ్స్‌లో ఎన్‌సీసీ 78వ వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హాజరైన అతిథులకు జాతీయ జెండాలు చేత పట్టుకుని గుర్రపు స్వారీ చేస్తూ స్వాగతం పలికారు. ముఖ్య అతిథిగా హాజరైన మేజర్ జనరల్ అజయ్‌మిశ్రా కెడెట్స్‌ను ఉద్దేశించి ప్రసంగించారు. ఎన్‌సీసీ నినాదం- కెడెట్స్‌ల జీవితంలో ఐక్యత, క్రమశిక్షణ, క్రీడాస్ఫూర్తితో పాటు ధైర్యం, దృఢత్వాన్ని పెంపొందించుకోవాలన్నారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో యువ కెడెట్స్ సాధించిన విజయాలతో పాటు పురస్కారాలను కూడా ఆయన హైలెట్ చేశారు. యువతను తీర్చిదిద్దడంలో ఎన్‌సీసీ కీలక పాత్రను పోషిస్తుందన్నారు. కెడెట్స్‌ల సాంస్కృతిక కార్యక్రమాలు కూడా ఎంతోగాను అకట్టుకున్నాయి. ఎన్‌సీసీ డిప్యూటీ డైరెక్టర్ జనరల్ కమోడోర్ నర్సింగ్ సైలానీ మాట్లాడుతూ ప్రతి వ్యక్తి జీవితంలో క్రమశిక్షణ ఎంతో అవసరమని, దేశంలోని యువతను తీర్చిదిద్దడంలో ఎన్‌సీసీ ఎంతో కృషి చేస్తుందన్నారు. ఆల్ ఇండియా స్థాయిలో నిర్వహించిన శిబిరాల్లో కెడెట్స్ కీలక విజయాలను సాధించారని ఆయన కొనియాడారు.



భూమి పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

నిర్మాణ పనులకు భూమి పూజ

హైదర్‌నగర్, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి శాంతినగర్‌లోని కుర్తాళ సిద్దేశ్వరి పీఠం విభాగ లలితా కామేశ్వరి దివ్య క్షేత్ర ప్రాంగణంలో పలు నిర్మాణ పనులకు భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ముఖ్య అతిథిగా హాజరై పనులను ప్రారంభించారు. కార్యక్రమంలో మాధవరం రంగారావు, స్థానికులు పాల్గొన్నారు.

గచ్చిబౌలిలో రన్‌థాన్-2025



రన్‌లో పాల్గొన్న ఔత్సాహికులు

రాయదుర్గం, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి): ఎక్స్‌ఎల్ఆర్ఎల్ ఆధ్వర్యంలో గచ్చిబౌలిలో అతిపెద్ద కార్పొరేట్ రన్నింగ్ ఈవెంట్ రన్‌థాన్-2025 నిర్వహించారు. కార్యక్రమానికి అంతర్జాతీయ మారథాన్‌లలో అనుభవజ్ఞులైన డాక్టర్ హరిహరన్, రణవీర్‌సిన్హా ముఖ్య అతిథులుగా హాజరై జెండా ఊపి రన్‌ను ప్రారంభించారు. ఈ రన్‌లో 1500 మందికిపైగా ఔత్సాహికులు పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం పలువురు విజేతలకు నిర్వాహకులు బహుమతులు అందజేశారు.

ఆటో డ్రైవర్లకు అండగా బీఆర్ఎస్

గచ్చిబౌలి, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని ఆటో డ్రైవర్లకు బీఆర్ఎస్ పార్టీ, ఎంఆర్‌వై ఫౌండేషన్ అండగా ఉంటుందని బీఆర్ఎస్ గ్రేటర్ హైదరాబాద్ మాజీ ఉపాధ్యక్షుడు, సీనియర్ నాయకుడు రవి యాదవ్ అన్నారు. ఆదివారం మసీద్‌బండలోని తన ఎంఆర్‌వై ఫౌండేషన్ ద్వారా ఐఐటీ, డీఎల్, హెచ్‌సీయూ డిపో ఆటో యూనియన్ల సభ్యులకు, డ్రైవర్లకు యూనిఫాం పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ.. ఆటో డ్రైవర్లు ప్రజల కష్టసుఖాల్లో కీలక పాత్ర పోషిస్తున్నారన్నారు. వారు అనేక కష్టాలతో జీవనం సాగిస్తున్నారని, ఎంఆర్‌వై ఫౌండేషన్ అండగా ఉంటుందన్నారు. ఆటో డ్రైవర్లకు ఏ సమస్య ఉన్నా తన కార్యాలయంలో సంప్రదించవచ్చని ఆయన సూచించారు. కార్యక్రమంలో రాములు, గడ్డం శ్రీనివాస్, శంకర్, జంగయ్య, శ్రీశైలంయాదవ్, రవియాదవ్, దివ్య, అనిత, నాగమణి, శ్రీకాంత్‌యాదవ్, రాజు, నర్సింహగౌడ్ ఎండీ బషీర్ పాల్గొన్నారు.

ఇంజనీరింగ్ అధికారుల సమాచారం

మీ కోసం..

కేపీహెచ్‌బీకాలనీ, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి): జీహెచ్ఎంసీ కూకట్‌పల్లి, మూసాపేట్ సర్కిళ్ల పరిధిలో ఇంజనీరింగ్ పనుల కోసం అధికారులను వార్డు కార్యాలయాలు లేదా సర్కిల్ కార్యాలయాల్లో కలిసి విన్నవించవచ్చు. మీ వార్డు పరిధిలో ప్రధాన రోడ్లతో పాటు గల్లీల్లో రోడ్లు వేయలేదా? గుంతలు పడి ఉన్నాయా? రోడ్లపై నీరు నిలుస్తుందా? ఎవరైనా వ్యక్తిగత పనుల కోసం రోడ్లను తవ్వుతున్నారా? ఇలాంటివి ఏమి ఉన్నా ఫోన్‌లో కూడా అధికారులకు సమాచారం అందించి వాటికి పరిష్కారం ఎప్పటిలోగా చూపుతారో అడిగి తెలుసుకోవచ్చు.

కూకట్‌పల్లి సర్కిల్..	
ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, డి. గోవర్ధన్ గౌడ్	9154299633
డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్- జి.నిఖిల్ రెడ్డి	9701365524
ఓల్డ్‌బోయిన్‌పల్లి, జి.ఆశా, ఏఈ	7331189482
బాలానగర్, సీహెచ్ సునీల్ కుమార్, ఏఈ	7331170683
కూకట్‌పల్లి, కె.సాయి ప్రసన్న, ఏఈ	7995007398
వివేకానందనగర్, ఆర్.నిఖిల్, ఏఈఈ	9948152336
డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఆర్. రమేష్	9909732030
హైదర్‌నగర్- సీలం రాజీవ్, ఏఈఈ	7995009083
ఆల్విన్‌కాలనీ, ఎస్.శ్రావణి, ఏఈ	7337557252
మూసాపేట్ సర్కిల్..	
ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఇ.యు. రమేష్	9949994029
డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, బానోత్ శంకర్	8897507965
కేపీహెచ్‌బీ, ముడావత్ రంజిత్, ఏఈ	7337367270
బాలాజీనగర్, వర్షిణి, ఏఈఈ	9381121636
అల్లాపూర్, ముడావత్ రంజిత్, ఏఈ	7337367270
డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, స్రవంతి	9701362691
మూసాపేట్, శైలజ, ఏఈఈ	9347357473
ఫతేనగర్- పొడుగు రాధాకృష్ణ, ఏఈఈ	9703896873

అడుగడుగునా అక్రమ నిర్మాణాలు

- ఎంఐజీ కాలనీలో నిబంధనలు పాటించని భవన నిర్మాణదారులు
- జి+2 అనుమతులతో జి+5 నిర్మాణాలు
- ఫిర్యాదులకు స్పందించని టౌన్‌ప్లానింగ్ అధికారులు



ఎంఐజీ కాలనీ ఫేజ్-1లో జరుగుతున్న అక్రమ నిర్మాణాలు

ఖేల్‌కాలనీ, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి): బీహెచ్‌ఈఎల్ ఎంఐజీకాలనీ ఫేజ్-1లో నిబంధనలకు విరుద్ధంగా జరుగుతున్న అక్రమ నిర్మాణాలు టౌన్‌ప్లానింగ్ అధికారుల నిర్లక్ష్య ధోరణికి నిదర్శనంగా నిలుస్తున్నాయి. ఎటువంటి అనుమతులు లేకుండా ఇష్టానుసారంగా జరుగుతున్న బహుళ అంతస్తుల నిర్మాణాలపై అధికారులు చర్యలు తీసుకోకపోవడం ఏంటనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. అక్రమ నిర్మాణాలపై ఫిర్యాదులు అందుతున్నప్పటికీ అధికారులు వాటివైపు కనీసం కన్నెత్తి చూడకపోవడం అనుమానాలకు తావిస్తోంది. స్థానిక ప్రజాప్రతినిధుల అండదండలతో జరుగుతున్న అక్రమ నిర్మాణాలతో ఇతర ప్రభుత్వ శాఖలపైనా తీవ్ర ప్రభావం చూపుతోంది. భెల్ ఎంఐజీ ఫేజ్-1లో 220 నుంచి 240 గజాల వరకు మాత్రమే ప్లాట్లు ఉన్నాయి. జి+2 వరకు గృహ నిర్మాణానికి అనుమతి ఉంది. అయితే ఇక్కడ వెలుస్తున్న నిర్మాణాలు జి+2తో పాటు అదనంగా మరో రెండు, మూడు ఫ్లోర్‌లు, పెంట్ హౌస్ నిర్మాణాలు జోరుగా సాగుతున్నాయి. నిబంధనలకు విరుద్ధంగా జి+5 నిర్మాణాలు జరుగుతున్నాయి. కాలనీ పరిధిలోని అనేక ప్లాట్ల నంబర్ల పరిధిలో అనుమతికి మించి అంతస్తుల నిర్మాణం చేపడుతున్నారు.

కమర్షియల్ కాంప్లెక్స్‌ల నిర్మాణం..

ఎంఐజీకాలనీలో కేవలం గృహ నిర్మాణాలకు మాత్రమే అనుమతి ఉంది. అయితే గృణ నిర్మాణానికి అనుమతి తీసుకుని కమర్షియల్ భవనాలను నిర్మిస్తూ ప్రభుత్వాన్ని సైతం మోసం చేస్తున్నా అధికారుల్లో చలనం ఉండటం లేదు. ప్రభుత్వానికి నామమాత్రపు రుసుం చెల్లిస్తూ, భారీ స్థాయిలో నిర్మాణాలు చేపడుతున్నారు. కాలనీలో పెద్ద ఎత్తున అక్రమ నిర్మాణాలు జరుగుతున్నప్పటికీ టౌన్‌ప్లానింగ్ అధికారులు కనీస చర్యలు తీసుకోవడం లేదు.

ట్రాన్స్‌ఫార్మర్లపై అధిక ఒత్తిడి..

గృహ నిర్మాణాలకు అనుమతులను తీసుకుని వ్యాపార సముదాయాలు నిర్మిస్తుండడంతో దాని ప్రభావం ఇతర శాఖలపై పడుతోంది. ఒక్కో ఇంటికి దాదాపు పది విద్యుత్ మీటర్లను ఏర్పాటు చేస్తుండడంతో ఆయా ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన ట్రాన్స్‌ఫార్మర్లపై అధిక లోడు పడి నిత్యం మరమ్మతులకు గురవుతున్నాయి. అలాగే మోటార్ల ద్వారా తాగునీటిని తోడుతుండడంతో ఇతర ఇళ్లకు నీరు అందక కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నిత్యం డ్రైనేజీ సమస్యలు సైతం తలెత్తుతున్నాయి.

కనీస చర్యలు తీసుకోరెందుకు?

పుట్టగొడుగుల్లా వెలుస్తున్న అక్రమ నిర్మాణాలపై కనీస చర్యలు తీసుకోవడంలో అధికారులు విఫలమవుతున్నారు. కనీసం నోటీసులు సైతం జారీ చేయకపోవడంతో కమర్షియల్ నిర్మాణాలు జోరుగా జరుగుతున్నాయి. ఫిర్యాదులు అందినా చర్యలు తీసుకున్న దాఖలాలు మాత్రం కనిపించడం లేదు. దీంతో ప్రభుత్వ ఖజానాకు గండి గొడుతూ అధికారులు అవినీతికి పాల్పడుతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.



కార్యక్రమంలో మాట్లాడుతున్న కొమిరిశెట్టి సాయిబాబా

డివిజన్ బీఆర్ఎస్ కార్యాలయం ప్రారంభం

రాయదుర్గం, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి): మాదాపూర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ నాయకుడు శ్రీనివాస్‌గౌడ్ నూతనంగా ఏర్పాటు చేసిన పార్టీ కార్యాలయాన్ని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, సీనియర్ నాయకుడు కొమిరిశెట్టి సాయిబాబా ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కొమిరిశెట్టి సాయిబాబా మాట్లాడుతూ.. నియోజకవర్గంలో పార్టీ బలంగా ఉందని, అందరూ కలిసికట్టుగా పనిచేసి పార్టీని మరింత బలోపేతం చేయాలని కార్యకర్తలను కోరారు. ప్రజా సమస్యల పరిష్కారానికి కృషిచేయాలన్నారు. కార్యక్రమంలో సీనియర్ నాయకుడు మాధవరం రంగారావు, చందానగర్ మాజీ కార్పొరేటర్ నవతారెడ్డి, మారబోయిన రవియాదవ్, హరీష్, బాబుమోహన్, మల్లేష్, సంగారెడ్డి, రమేష్‌గౌడ్, శ్రీకాంత్, రోజా, గోపరాజు తదితరులు పాల్గొన్నారు



తారకరామనగర్‌లో గ్యార్మీ షరీఫ్ ఉత్సవాల్లో పాల్గొన్న కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్

మత సామరస్యానికి ప్రతీక గ్యార్మీ షరీఫ్

హైదర్‌నగర్, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి): మత సామరస్యానికి ప్రతీక గ్యార్మీ షరీఫ్ ఉత్సవాలని కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ అన్నారు. ఆదివారం ఆల్విన్‌కాలనీ డివిజన్ తారకరామనగర్‌లో సీనియర్ నాయకుడు సమ్మద్, కేటీఆర్‌నగర్‌లో మహమ్మద్‌గౌస్ ఆధ్వర్యంలో గ్యార్మీ షరీఫ్ ఉత్సవాలు నిర్వహించారు. కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కార్యక్రమంలో సమ్మారెడ్డి, శివరాజ్‌గౌడ్, అనిల్‌రెడ్డి, షౌకత్‌అలీమున్నా, పెద్దఖాజా, గౌస్, రాజుగౌడ్, ఫయాజ్, సత్తార్, జరీనా, బాబాన్, మెహబూబ్, రషీదా తదితరులు పాల్గొన్నారు.



ఆటో డ్రైవర్లతో బీఆర్ఎస్ నాయకుడు రవియాదవ్

ఆటో డ్రైవర్లకు అండగా బీఆర్ఎస్

గచ్చిబౌలి, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని ఆటో డ్రైవర్లకు బీఆర్ఎస్ పార్టీ, ఎంఆర్‌వై ఫౌండేషన్ అండగా ఉంటుందని బీఆర్ఎస్ గ్రేటర్ హైదరాబాద్ మాజీ ఉపాధ్యక్షుడు, సీనియర్ నాయకుడు రవియాదవ్ అన్నారు. ఆదివారం మసీద్‌బండలోని తన ఎంఆర్‌వై ఫౌండేషన్ ద్వారా ఐఐటీ, డీఎల్, హెచ్‌సీయూ డిపో ఆటో యూనియన్ల సభ్యులకు, డ్రైవర్లకు యూనిఫాం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆటో డ్రైవర్లు ప్రజల కష్టసుఖాల్లో కీలక పాత్ర పోషిస్తున్నారన్నారు. వారు అనేక కష్టాలతో జీవనం సాగిస్తున్నారని, ఎంఆర్‌వై ఫౌండేషన్ అండగా ఉంటుందన్నారు. ఆటో డ్రైవర్లకు ఏ సమస్య ఉన్నా తన కార్యాలయంలో సంప్రదించవచ్చని ఆయన సూచించారు. కార్యక్రమంలో రాములు, గడ్డం శ్రీనివాస్, శంకర్, జంగయ్య, శ్రీశైలంయాదవ్, రవియాదవ్, దివ్య, అనిత, నాగమణి, శ్రీకాంత్‌యాదవ్, రాజు, నర్సింహగౌడ్ ఎండీ బషీర్ తదితరులు పాల్గొన్నారు.



మసీద్‌బండలో పడిపూజలో పాల్గొన్న రవికుమార్‌యాదవ్

ఘనంగా అయ్యప్పస్వామి పడిపూజ

గచ్చిబౌలి, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి): లింగంపల్లి, మసీద్‌బండ, చందానగర్, వేముకుంట, గచ్చిబౌలి, రాయదుర్గం తదితర ప్రాంతాల్లో నిర్వహించిన అయ్యప్పస్వామి పడిపూజలో శేరిలింగంపల్లి బీజేపీ ఇన్‌చార్జి రవికుమార్‌యాదవ్ పాల్గొన్నారు. అయ్యప్ప మాలధారులతో కలిసి స్వామివారికి పూజలు చేశారు.



సత్యసాయిబాబా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న అదనపు కలెక్టర్, అధికారులు

సత్యసాయి సేవలు వెలకట్టలేనివి

- అదనపు కలెక్టర్ కదిరవన్

హైదరాబాద్ సిటీ, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి): సత్యం, ధర్మం, శాంతి కోసం పరితపించిన పుట్టపర్తి సత్యసాయి బాబా ప్రజలకు అందించిన సేవలు వెలకట్టలేనివి అని జిల్లా అదనపు కలెక్టర్ కదిరవన్ పలని అన్నారు. కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ఆదివారం సత్యసాయి జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు, ఉద్యోగులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అదనపు కలెక్టర్ మాట్లాడుతూ సత్యసాయి బాబా గొప్ప మానవతా మూర్తి అని, ఆయన ఆధ్యాత్మిక నాయకత్వం ప్రతి ఒక్కరికి స్ఫూర్తిగా నిలుస్తుందన్నారు. పేదల కోసం ఉచిత ఆస్పత్రులు, పాఠశాలలు, గ్రామీణ ప్రాంతాల్లో నీటి ప్రాజెక్టులను నిర్మించారని గుర్తుచేశారు. సత్యసాయి ఆశయసాధన కోసం ప్రతిఒక్కరూ కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి వెంకటాచారి, జిల్లా క్రీడాశాఖ అధికారి సుధాకర్, కలెక్టరేట్ ఇన్‌చార్జి ఏఓ విజయలక్ష్మి, అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.



సత్యసాయి జయంతి వేడుకల్లో పాల్గొన్న కార్పొరేటర్ సింధూఆదర్శ్‌రెడ్డి



సత్యసాయిబాబా జయంతి ఉత్సవాల్లో పాల్గొన్న బెటాలియన్ కమాండెంట్, అసిస్టెంట్ కమాండెంట్లు, సిబ్బంది

వైభవంగా సత్యసాయి జయంతి వేడుకలు

ఖేల్‌కాలనీ, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి): బీహెచ్‌ఈఎల్ టౌన్‌షిప్‌లోని సత్యసాయి సేవా మందిరంలో తొమ్మిది రోజుల పాటు జరిగిన శత జయంతి ఉత్సవాలు ఆదివారం రాత్రి మహా భజనతో ముగిశాయి. బాబా 100వ జయంతి సందర్భంగా ఉదయం నిత్య సేవలతో పాటు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఓంకారం, సుప్రభాతం, మహా నగర సంకీర్తన, వేదపారాయణం, నారాయణ సేవ, ఆధ్యాత్మిక ప్రవచనాలు జరిగాయి. ప్రత్యేక భజనలు నిర్వహించి స్వామివారికి సుగంధ తైల సంస్కార పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం అన్న సమారాధనలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. భారతీ నగర్ కార్పొరేటర్ సింధూఆదర్శ్‌రెడ్డి, పలువురు ఉన్నతాధికారులు వేడుకల్లో పాల్గొని సత్యసాయిని కొలిచారు. సాయంత్రం సంగీత విభావరి, బాబా సందేశం, ప్రవచనాలు తదితర కార్యక్రమాలు చేపట్టారు.

పోలీస్ బెటాలియన్‌లో..

గచ్చిబౌలి, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి): కొండాపూర్‌లోని 8వ పోలీస్ బెటాలియన్‌లో కమాండెంట్ రామకృష్ణ ఆధ్వర్యంలో శ్రీసత్యసాయిబాబా శతజయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సత్యసాయిబాబా చిత్రపటానికి పూజలు చేశారు. అనంతరం రామకృష్ణ మాట్లాడుతూ.. సత్యసాయిబాబా అందించిన సందేశం ఎంతో గొప్పదని, ప్రతి ఒక్కరినీ ప్రేమించండి, సేవించండి అన్న ఆయన ఉపదేశాన్ని జీవన విధానంగా మార్చుకుంటే సమాజంలో సుస్థిరంగా, శాంతియుతంగా మారుతుందన్నారు. అసిస్టెంట్ కమాండెంట్ నాగభూషణం, పార్థసారథిరెడ్డి, సత్యనారాయణ, బెటాలియన్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

పెన్షనర్ల హక్కుల సాధనకు నిరంతర పోరాటం

ఖేల్‌కాలనీ, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి): పెన్షనర్ల హక్కుల సాధన కోసం నిరంతర పోరాటం సాగిస్తూ వారికి కనీస పెన్షన్ వచ్చేలా చేస్తామని తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు వైకుంఠరావు అన్నారు. బీహెచ్‌ఈఎల్ విద్యుత్‌నగర్‌లో ఆదివారం సర్వసభ్య సమావేశం నిర్వహించి విద్యుత్‌నగర్ శాఖకు నూతన కార్యవర్గం నియమించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెన్షనర్ల సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా విఫలమయ్యాయన్నారు. ఎన్నికల ముందు పెన్షనర్లకు ఇచ్చిన హామీలను ప్రభుత్వాలు విస్మరించినట్లు తెలిపారు. పెన్షనర్లకు అండగా ఉండి సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాటం చేస్తామన్నారు. సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రామారావు, డిప్యూటీ కార్యదర్శి ప్రభాకర్‌రావు, వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.



సమావేశంలో పాల్గొన్న పెన్షనర్లు, సభ్యులు

నూతనం కార్యవర్గం ఎన్నిక..

పెన్షనర్స్ అసోసియేషన్ విద్యుత్‌నగర్ శాఖకు నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా దేవేంద్రాచారి, ప్రధాన కార్యదర్శిగా టి.ప్రభాకర్‌రావు, ఉపాధ్యక్షులుగా ఎం.సత్యనారాయణ, సి.కిషన్, మాణిక్యం, సుదర్శన్‌రెడ్డి, కోశాధికారిగా కె.జనార్ధన్‌తో పాటు 14 మంది సభ్యులను ఎన్నుకున్నారు.

ప్రీ మెచ్యూరిటీ పిల్లలకు జాగ్రత్తలే రక్ష

- కిమ్స్ సీఎండీ డాక్టర్ భాస్కర్‌రావు

రాయదుర్గం, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి): నెలలు నిండకముందే పుట్టే పిల్లల విషయంలో తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉంటే ఎలాంటి ఇబ్బందులు ఉండవని, తగిన జాగ్రత్తలు తీసుకోకుంటే వాళ్ల జీవితాంతం ఇబ్బంది పడాల్సి వస్తుందని కిమ్స్ గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ సీఎండీ డాక్టర్ భాస్కర్‌రావు అన్నారు. కొండాపూర్‌లోని కిమ్స్ ఆస్పత్రి ఆధ్వర్యంలో సంధ్య కన్వెన్షన్ సెంటర్‌లో ప్రీ మెచ్యూరిటీ డే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై అక్కడ ఉన్న ప్రీ మెచ్యూరిటీతో జన్మించిన పిల్లలను ఉద్దేశించి మాట్లాడారు. వీళ్లంతా నెలలు నిండకముందే పుట్టినా ఇప్పుడు ఎంతో ఆరోగ్యంగా ఉన్నారన్నారు. డాక్టర్ అపర్ణ మాట్లాడుతూ.. దాదాపు 15 శాతం మంది పిల్లలు ఇలానే పుడుతున్నారన్నారు. తల్లికి రక్తపోటు, మధుమేహం నియంత్రణలోకి రాకపోవడం, ముందుగానే నొప్పులు రావడం, ఉమ్మనీరు లీక్ కావడం వంటి కారణాలతో పిల్లలు ముందుగానే పుడతారని, సమగ్ర వైద్య సేవలు అందే ఆస్పత్రిలో ప్రసవం అయితే పిల్లలు ఆరోగ్యంగా ఉంటాన్నారు. ఐదారేళ్లుగా నెలలు నిండకముందే కొండాపూర్ కిమ్స్ కడల్స్‌లో పుట్టిన సుమారు 450 మంది పిల్లలు వారి తల్లిదండ్రులతో కలిసి కార్యక్రమంలో పాల్గొన్నారు. వారిలో చాలా మంది పాటలు, రైమ్స్ పాడి అలరించారు.



కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ భాస్కరరావు, వైద్యులు, నెలలు నిండకముందే జన్మించిన చిన్నారులతో తల్లిదండ్రులు

హైడ్రా కమిషనర్ అవాస్తవాలు చెబుతున్నారు

- హనుమాన్ ఆలయ స్థాన చలనానికి అంగీకరించలేదు
- సియెట్ నివాసితుల అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ సదానందం

హైటెక్‌సిటీ, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి): గుట్టల బేగంపేట్‌లోని సున్నం చెరువు వద్ద ఉన్న హనుమాన్ ఆలయం స్థాన చలనానికి తాము అంగీకరించినట్టు హైడ్రా కమిషనర్ చెప్పిన దాంట్లో వాస్తవం లేదని, ఆయన అబద్ధాలు చెబుతున్నారని సియెట్ నివాసితుల అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ సదానందం అన్నారు. ఈ మేరకు ఆయన ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. హనుమాన్ ఆలయం స్థాన చలనంపై హైడ్రా కమిషనర్ రంగనాథ్ తమను సంప్రదించలేదన్నారు. సమస్యల పరిష్కారంపై మాత్రమే ఆయన్ను కలిశామని ఆ ప్రకటనలో ఆయన పేర్కొన్నారు.



వైద్య శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే గాంధీ

పేదల ఆరోగ్యంపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ

- ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ

మియాపూర్, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి): పేదల ఆరోగ్యంపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుందని ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ అన్నారు. ప్రసాద్ ఫౌండేషన్ చైర్మన్ డీఎస్ఆర్‌కే ప్రసాద్, చీఫ్ కో ఆర్డినేటర్ లీలాప్రసాద్‌ల ఆధ్వర్యంలో ఆదివారం మియాపూర్ లక్ష్మీనగర్ కాలనీలో ఏర్పాటు చేసిన మెగా వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఆరోగ్యం వ్యాపారంగా మారిన ఈ రోజుల్లో సామాజిక దృక్పథంతో ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం అభినందనీయమన్నారు. పేదల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని మరిన్ని ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించాలని కోరారు. కార్యక్రమంలో మియాపూర్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, చందానగర్ మాజీ కార్పొరేటర్ బొబ్బ నవతారెడ్డి, చందానగర్ సీనియర్ నాయకుడు రఘునాథ్‌రెడ్డి, మోహన్‌ముదిరాజ్, గంగాధర్, కిరణ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



రన్‌లో పాల్గొన్న ఔత్సాహికులు

గచ్చిబౌలిలో రన్‌థాన్-2025

రాయదుర్గం, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి): ఎక్స్‌ఎల్ఆర్ఎల్ ఆధ్వర్యంలో గచ్చిబౌలిలో అతిపెద్ద కార్పొరేట్ రన్నింగ్ ఈవెంట్ రన్‌థాన్-2025 నిర్వహించారు. కార్యక్రమానికి అంతర్జాతీయ మారథాన్‌లలో అనుభవజ్ఞులైన డాక్టర్ హరిహరన్, రణవీర్‌సిన్హా ముఖ్య అతిథులుగా హాజరై జెండా ఊపి రన్‌ను ప్రారంభించారు. ఈ రన్‌లో 1500 మందికిపైగా ఔత్సాహికులు పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం పలువురు విజేతలకు నిర్వాహకులు బహుమతులు అందజేశారు.



ఎన్‌సీసీ 78వ వార్షికోత్సవంలో కేడెట్స్‌తో కలిసి పాల్గొన్న మేజర్ జనరల్ అజయ్‌మిశ్రా, కమోడోర్ నర్సింగ్ సైలానీ

ఘనంగా ఎన్‌సీసీ 78వ వార్షికోత్సవం

అల్వాల్, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి): ఎన్‌సీసీ ఆంధ్రప్రదేశ్, తెలంగాణ డైరెక్టరేట్ ఆధ్వర్యంలో ఆదివారం మెహదీపట్నం గారిసన్ గ్రౌండ్స్‌లో ఎన్‌సీసీ 78వ వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హాజరైన అతిథులకు జాతీయ జెండాలు చేత పట్టుకుని గుర్రపు స్వారీ చేస్తూ స్వాగతం పలికారు. ముఖ్య అతిథిగా హాజరైన మేజర్ జనరల్ అజయ్‌మిశ్రా కెడెట్స్‌ను ఉద్దేశించి ప్రసంగించారు. ఎన్‌సీసీ నినాదం- కెడెట్స్‌ల జీవితంలో ఐఖ్యత, క్రమశిక్షణ, క్రీడాస్ఫూర్తితో పాటు ధైర్యం, దృఢత్వాన్ని పెంపొందించుకోవాలన్నారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో యువ కెడెట్స్ సాధించిన విజయాలతో పాటు పురస్కారాలను కూడా ఆయన హైలెట్ చేశారు. యువతను తీర్చిదిద్దడంలో ఎన్‌సీసీ కీలక పాత్రను పోషిస్తుందన్నారు. కెడెట్స్‌ల సాంస్కృతిక కార్యక్రమాలు కూడా ఎంతోగాను అకట్టుకున్నాయి. ఎన్‌సీసీ డిప్యూటీ డైరెక్టర్ జనరల్ కమోడోర్ నర్సింగ్ సైలానీ మాట్లాడుతూ ప్రతి వ్యక్తి జీవితంలో క్రమశిక్షణ ఎంతో అవసరమని, దేశంలోని యువతను తీర్చిదిద్దడంలో ఎన్‌సీసీ ఎంతోకృషి చేస్తుందన్నారు. ఆల్ ఇండియా స్థాయిలో నిర్వహించిన శిబిరాల్లో కేడెట్స్ కీలక విజయాలను సాధించారని ఆయన కొనియాడారు.

నేడు జంట సర్కిళ్లలో ప్రజావాణి

కుత్బుల్లాపూర్, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి) : కుత్బుల్లాపూర్, గాజులరామారం జంటసర్కిళ్లలో సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను స్వయంగా తెలుసుకొని, పరిష్కరిస్తామని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రజలకు ఉప కమిషనర్లు నర్సింహ, మల్లారెడ్డి విజ్ఞప్తి చేశారు.

ప్రతి ఒక్కరూ క్లాత్, నార సంచులను వాడాలి

షాపూర్‌నగర్, నవంబర్ 23 (ఆంధ్రజ్యోతి): భవిష్యత్ బాగు, పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ సంచులు, సీసాలు, ఇతర ప్లాస్టిక్ వస్తువుల వాడకాన్ని తగ్గించాలని ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయుడు రామచందర్ అన్నారు. ప్లాస్టిక్ నివారణ కోసం ఇంటి నుంచి దుకాణానికి క్లాత్, నార సంచులు తీసుకొని వెళ్లాలని, వాహనంలో రెండు సంచులు ఉంచుకొంటే మంచిదన్నారు. నీళ్ల సీసా, గ్లాసులను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. ఆఫీసులో స్టీలు గ్లాసులు, పింగాణీ కప్పులను వాడాన్నారు. ప్రచారం కోసం ఫ్లెక్సీలకు బదులు క్లాత్ బ్యానర్లు వాడాలన్నారు.


వజ్రేష్ యాదవ్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న నర్సారెడ్డి భూపతిరెడ్డి తదితరులు

డీసీసీ నూతన అధ్యక్షుడికి కుత్బుల్లాపూర్ నేతల శుభాకాంక్షలు

దుండిగల్, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి) : మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా నియమితులైన వజ్రేష్ యాదవ్‌కు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. టీపీసీసీ మాజీ ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతిరెడ్డి తదితరులు ఆదివారం ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి పూలబొకే అందజేసి శాలువతో సత్కరించి అభినందించారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్‌రెడ్డి, కొంపల్లి పార్టీ అధ్యక్షుడు ప్రశాంత్‌గౌడ్ , జిల్లా లేబర్ సెల్ అధ్యక్షుడు కందాడి సుదర్శన్‌రెడ్డి, నాయకుడు ముత్యంరెడ్డి, మల్లేష్‌యాదవ్, షేక్‌ఇబ్రహీమ్, భరత్‌గౌడ్, అంజి ముదిరాజ్, శ్రీనివాస్‌గౌడ్ ఉన్నారు.


శ్మశాన వాటికను సందర్శించిన రఫీ, తదితరులు

'శ్మశాన వాటికను అభివృద్ధి చేసుకుందాం'

కుత్బుల్లాపూర్, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి) : చింతల్ డివిజన్ భగత్‌సింగ్‌నగర్‌లోని శ్మశాన వాటిక అభివృద్ధికి అధికారులు నిధులు మంజూరు చేశారు. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ నేతలు ఆదివారం శ్మశాన వాటిక అభివృద్ధి కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మహ్మద్ రఫీ మాట్లాడుతూ, స్థానికులందరూ కలిసి కట్టుగా ఉండి, శ్మశాన వాటికను అభివృద్ధి చేసుకుందామన్నారు. ఈ కార్యక్రమంలో లక్ష్మారెడ్డి, సదానంద్, కృష్ణమూర్తి, ప్రేమ్‌కుమార్, కొమరయ్య, తదితరులు పాల్గొన్నారు.


రన్‌లో పాల్గొన్న ఔత్సాహికులు

గచ్చిబౌలిలో రన్‌థాన్-2025

రాయదుర్గం, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి): ఎక్స్‌ఎల్‌ఆర్ఎల్ ఆధ్వర్యంలో గచ్చిబౌలిలో అతిపెద్ద కార్పొరేట్ రన్నింగ్ ఈవెంట్ రన్‌థాన్-2025 నిర్వహించారు. కార్యక్రమానికి అంతర్జాతీయ మారథాన్‌లలో అనుభవజ్ఞులైన డాక్టర్ హరిహరన్, రణవీర్‌సిన్హా ముఖ్య అతిథులుగా హాజరై జెండా ఊపి రన్‌ను ప్రారంభించారు. ఈ రన్‌లో 1500 మందికిపైగా ఔత్సాహికులు పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం పలువురు విజేతలకు నిర్వాహకులు బహుమతులు అందజేశారు.

నకిలీ సర్టిఫికెట్ల తయారీ ముఠా అరెస్టు

నార్సింగ్, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి): నార్సింగ్ పోలీస్ స్టేషన్ పరిధిలో నకిలీ విద్యా సర్టిఫికెట్లు తయారు చేసి విక్రయిస్తున్న ఓ గ్యాంగ్‌ను పోలీసులు ఆదివారం అదుపులోకి తీసుకున్నారు. నార్సింగ్ పోలీసులు, విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం... మీర్జా అక్తర్ అలీ బేగ్ అలియాస్ అస్లాం, మహ్మద్ ఆజాజ్ అహ్మద్, వడ్డేపల్లి వెంకట్‌సాయి, విస్టాలా రోహిత్ కుమార్, సత్తారి ప్రవీణ్ నకిలీ సర్టిఫికెట్లను తయారు చేస్తున్నారు. నార్సింగ్ చింతచెట్టు ప్రాంతంలో పోలీసులు నిఘా పెట్టి నకిలీ సర్టిఫికెట్లను కస్టమర్లకు ఇవ్వడానికి వచ్చిన ఐదుగురిని పట్టుకున్నారు. ఆ సమయంలో వారి నుంచి ఎస్ఆర్ఎం యూనివర్సిటీ, బెంగళూరు సిటీ యూనివర్సిటీ పేర్లతో ఉన్న నకిలీ డిగ్రీ సర్టిఫికెట్లు, మెమోలు, ట్రాన్స్‌ఫర్ సర్టిఫికెట్లు, బోనాఫైడ్ సర్టిఫికెట్లు, ఇతర నకిలీ రికార్డులు, సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ గ్యాంగ్ డబ్బుల కోసం నకిలీ, విద్యా సర్టిఫికెట్లు తయారు చేసి ప్రజలను మోసం చేయడం పనిగా పెట్టుకుందని పోలీసులు తెలిపారు. నిందితులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

'రాజ్యాంగాన్ని ప్రత్యేక పాఠ్యాంశంగా చేర్చాలి'

షాపూర్‌నగర్, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ ప్రభుత్వం భారత రాజ్యాంగాన్ని 6వ తరగతి నుంచి 10వ తరగతి వరకు ప్రత్యేక సబ్జెక్టుగా పాఠ్యాంశాలలో చేర్చాలని జైభీమ్ మహాసేన, మానవ హక్కుల పరిరక్షణ సంఘ నాయకులు డి మాండ్ చేశారు. ఈ మేరకు ఆదివారం మహాసేన తెలుగు రాష్ట్రాల ఉమ్మడి కమిటీ వ్యవస్థాపక అధ్యక్షుడు అంజన్న ఓ ప్రకటన విడుదల చేశారు. తెలంగాణ సామాజిక ప్రజా సంఘాలు, విద్యార్థి సంఘాల సహకారంతో రథయాత్ర తెలంగాణలోని 33 జిల్లాల్లో యాత్ర నిర్వహించి సర్పంచ్ మొదలుకొని, ముఖ్యమంత్రి వరకూ ప్రజాప్రతినిధులను కలిసి భారత రాజ్యాంగాన్ని 6 నుంచి 10వ తరగతి వరకూ పాఠ్యాంశంగా చేర్చాలని వినతి పత్రాలు అందజేస్తామని అంజన్న పేర్కొన్నారు. రథయాత్ర ముగిశాక వచ్చే ఏడాది మే 20వ తేదీన హైదరాబాద్ సరూర్‌నగర్ గ్రౌండ్‌లో లక్ష మందితో భారత రాజ్యాంగ పరిరక్షణ సభ నిర్వహిస్తామన్నారు. ఈ సభలో కవులు, కళాకారులు, ప్రజాస్వామ్యవాదులు,మేధావులు పాల్గొని జయప్రదం చేయాలన్నారు.

రెస్టారెంట్‌లో స్వల్ప అగ్ని ప్రమాదం

పేట్‌బషీరాబాద్, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి): రెస్టారెంట్‌లో స్వల్ప అగ్ని ప్రమాదం జరిగింది. జీడిమెట్ల డివిజన్‌లోని సుచిత్ర సర్కిల్ వద్ద గల ఫ్లై ఫ్రెండ్స్ రెస్టారెంట్‌లో ఆదివారం ఉదయం నూనెను బాగా వేడి చేస్తుండగా, ఒక్కసారిగా కిందపడి పోవడంతో పొగలు, మంట చెలరేగాయి. రెస్టారెంట్‌లోని సిబ్బంది అగ్నిమాపక పరికరంతో వెంటనే మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. దీంతో పెనుప్రమాదం తప్పింది.

అభివృద్ధి చేసి.. నిర్వహణ గాలికొదిలేసి..

- శిథిలావస్థకు చేరిన కాలిబాటలు, బాత్‌రూమ్‌లు
- ఏపుగా పెరిగిన పిచ్చిమొక్కలు
- అంత్యక్రియలకు వచ్చేవారికి ఇబ్బందులు
- ఇదీ శివాలయనగర్ మోడల్ గ్రేవ్‌యార్డు దుస్థితి


మోడల్ గ్రేవ్‌యార్డు ముఖ ద్వారం


ఏపుగా పెరిగిన పిచ్చి మొక్కలు

షాపూర్‌నగర్, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి): శ్మశాన వాటికల్లో కనీస సదుపాయాల లేమితో అంత్యక్రియలు నిర్వహించేందుకు వచ్చేవారు నానా అవస్థలు పడుతున్నారు. శ్మశాన వాటికల నిర్వహణ, అభివృద్ధిపై అధికారులు నిర్లక్ష్యం చేయడంతో తమ వారి అంత్యక్రియలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించలేకపోతున్నామని మృతుల బంధువులు వాపోతున్నారు.

సూరారం డివిజన్ రాజీవ్‌గాంధీనగర్, శివాలయనగర్‌ల మధ్యలో ఉన్న బొందలగడ్డను రూ.1.50 కోట్లు వెచ్చించి అన్ని హంగులతో మోడల్ గ్రేవ్ యార్డుగా అభివృద్ధి చేశారు. రెండు కాష్టాలు, జనం కూర్చునేందుకు గ్యాలరీలు, కాలి బాటలు, బాత్‌రూంలు, చుట్టూ కాంపౌండ్‌వాల్ నిర్మించి మెయిన్ గేట్‌ను అందంగా తీర్చిదిద్దారు. దీంతో స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. అయితే, వీరి సంతోషం కొద్ది రోజులకే ఆవిరైపోయింది. శ్మశాన వాటిక నిర్వహణను పట్టించుకోకపోవడంతో కొద్ది రోజులకో శిథిలావస్థకు చేరింది. కాలిబాటలు, బాత్‌రూంలు శిథిలావస్థకు చేరుకున్నాయి. అందంగా వేసిన టైల్స్ కూడా పగిలిపోయాయి.

డబ్బులు దండుకుంటున్న దళారులు :

మృతుల బంధుల నుంచి కొందరు డబ్బులు వసూలు చేస్తున్నారని అంత్యక్రియలకు వచ్చేవారు ఆరోపిస్తున్నారు. ఒక్కొక్కరి దగ్గర రూ. 12 వేల నుంచి 15 వేల వరకు వసూలు చేస్తున్నారంటున్నారు. అంతేకాకుండా డెత్ సర్టిఫికెట్ కోసం రూ. 500 నుంచి వెయ్యి ముక్కుపిండి వసూలు చేస్తున్నారని పలువురు చెప్తున్నారు.

పది కాలనీల వారికి ఇక్కడే అంత్యక్రియలు



శివాలయనగర్ శ్మశాన వాటికకు చుట్టుపక్కల ఉన్న సుమారు పది కాలనీలకు చెందిన వారు ఇక్కడ అంత్యక్రియలు నిర్వహిస్తారు. అందువల్లే ప్రభుత్వం మోడల్ గ్రేవ్ యార్డుగా అభివృద్ధి చేసింది. నిర్వహణను పట్టించుకోకపోవడంతో నేడు శిథిలావస్థకు చేరుకుంది. పిచ్చిమొక్కలు ఏపుగా పెరిగి కాలు పెట్టడానికి వీలులేకుండా ఉంది.

కుమ్మరి వెంకటేష్, శివాలయనగర్

మోడల్ గ్రేవ్‌యార్డులో సమస్యల తిష్ట



కోట్ల నిధులతో అభివృద్ధి చేసిన శ్మశాన వాటికలో నేడు సమస్యలు తిష్ట వేశాయి. కాలు పెట్టడానికి వీలులేకుండా ఏపుగా పెరిగిన పిచ్చిమొక్కలు, బయటనుంచి వచ్చే డ్రైనేజీ నీరు, శిథిలావస్థకు చేరుకున్న కాలిబాటల టైల్స్, టాయిలెట్‌లతో శ్మశాన వాటిక అస్తవ్యస్తంగా మారింది. అధికారులు ఈ మోడల్ గ్రేవ్ యార్డ్ నిర్వహణపై దృష్టి సారించి సమస్యలను పరిష్కరించాలని కోరుతున్నా.

భాస్కర్, హనుమాన్‌నగర్


దహన సంస్కారాల కోసం నిర్మించిన కాష్టాలు



కుట్టు మిషన్లు అందుకున్న వారితో యూత్‌ఫర్ సేవ, సర్వీస్ నౌ సంస్థల సభ్యులు

మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకోవాలి

పేట్‌బషీరాబాద్, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి): మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకోవాలని, అప్పుడే వారి కుటుంబాలు బాగుంటాయని యూత్‌ఫర్ సేవ, సర్వీస్ నౌ సంస్థల మేనేజర్ కె.స్నేహ, సీఎస్ఆర్ నేషనల్ మేనేజర్ స్వరూపారాణి అన్నారు. కుత్బుల్లాపూర్ గ్రామంలో ఆదివారం యూత్‌ఫర్ సేవ, సర్వీస్ నౌ సంస్థల ఆధ్వర్యంలో ఉచితంగా కుట్టు మిషన్ శిక్షణ తీసుకున్న మహిళలకు కుట్టు మిషన్లను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పేద మహిళల కోసం తమ సంస్థల ద్వారా ఉచితంగా కుట్టు శిక్షణ ఇచ్చి మిషన్లు అందజేస్తున్నామన్నారు. కార్యక్రమంలో సంస్థల సభ్యులు సురేష్, సతీష్, మహేష్, ఈశ్వర్, గౌతమ్, సాయిజైవంత్, అనుషాలు ఉన్నారు.

రావినారాయణరెడ్డినగర్ ఈస్ట్ కాలనీ అధ్యక్షుడిగా భాస్కర్


కుదుపూడి భాస్కర్

గాజులరామారం, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి): గాజులరామారం పరిధిలోని రావినారాయణరెడ్డినగర్ ఈస్ట్ కాలనీ అసోసియేషన్ అధ్యక్షుడిగా కుదుపూడి భాస్కర్ ఆదివారం ఎన్నికయ్యారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, కాలనీ వాసులందరూ తనపై నమ్మకం ఉంచి ఓటు వేసి గెలిపించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. కాలనీలో ఏ సమస్య ఉన్నా, తన దృష్టికి తీసుకొస్తే పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. కాలనీ అభివృద్ధి కోసం అసోసియేషన్ సభ్యులతో పాటు కాలనీవాసులు ముందుకు రావాలన్నారు.

ఐకమత్యంగా ముందుకెళ్లాలి



గాజులరామారం, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి) : రెడ్డి సోదరులు ఒకరికొకరు సహాయ సహకారాలు అందించుకుంటూ ఐకమత్యంగా ముందుకెళ్లాలని టీపీసీసీ మాజీ ప్రధాన కార్యదర్శి సొంటిరెడ్డి పున్నారెడ్డి అన్నారు. గాజులరామారం మహాదేవపురంలో ఆదివారం రెడ్డి ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పున్నారెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు.


ఎమ్మెల్యే వివేకానంద్‌తో కలిసి కమ్యూనిటీహాల్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు

నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యం

- ఎమ్మెల్యే వివేకానంద్

గాజులరామారం, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి) : కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని ప్రతి బస్తీ, కాలనీ అభివృద్ధే లక్ష్యంగా పని చేస్తున్నామని ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అన్నారు. గాజులరామారం డివిజన్, ఎన్టీఆర్‌నగర్-బీలో ఎమ్మెల్యే తన తండ్రి, మాజీ మున్సిపల్ చైర్మన్ కేఎం పాండు జ్ఞాపకార్థం తన సొంత నిధులు రూ. 10.50 లక్షలతో యువచైతన్య వెల్ఫేర్ అసోసియేషన్ కమ్యూనిటీ హాల్‌ను నిర్మించారు. ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ముఖ్యఅతిథిగా హాజరై ఎమ్మెల్యేతో కలిసి ఆదివారం ఈ కమ్యూనిటీ హాల్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కమ్యూనిటీ హాళ్లు కాలనీవాసులు అనేక కార్యక్రమాలు నిర్వహించుకొనేందుకు వేదికగా నిలుస్తాయని, కాలనీ సమావేశాలు, ఉచిత వైద్య శిబిరాలు, స్థానికులు శుభకార్యాలు నిర్వహించుకోవచ్చని అన్నారు. రానున్న రోజుల్లో అన్ని బస్తీలు, కాలనీల్లో కమ్యూనిటీహాళ్లు నిర్మించేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ శేషగిరి, పార్టీ డివిజన్ అధ్యక్షుడు విజయ్‌రామిరెడ్డి, తెలంగాణ సాయి, అడ్వకేట్ కమలాకర్, దేలప్ప, శివ, శివారెడ్డి, గణేష్ పాల్గొన్నారు.

ఫ్లైఓవర్ పనులు పూర్తి చేయాలి

- మాకు 'మేడ్చల్ మెట్రో మాకు కావాలి'
- జీడిమెట్లలో 'మేడ్చల్ మెట్రో సాధన సమితి' నిరసన



ప్లకార్డులతో నిరసన తెలుపుతున్న అఖిల పక్ష నేతలు

పేట్‌బషీరాబాద్, నవంబరు 23(ఆంధ్రజ్యోతి): జాతీయ రహదారిపై నిలిచిపోయిన ఫ్లైఓవర్ పనులను వెంటనే చేపట్టాలని డిమాండ్ చేస్తూ మేడ్చల్ మెట్రో సాధన సమితి సభ్యులు ఆదివారం జీడిమెట్ల మహాత్మాగాంధీ విగ్రహం వద్ద నిరసన తెలిపారు. నిలిచిపోయిన ఫ్లైఓవర్ పనులను పూర్తి చేయాలని, మాకూ కావాలి మేడ్చల్ మెట్రో అంటూ ప్లకార్డులు చేత పట్టుకొని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా మెట్రో సాధన సమితి సభ్యులు మాట్లాడుతూ సుచిత్ర నుంచి మేడ్చల్ వరకు చేపట్టిన ఫ్లైఓవర్ పనులు నిలిచిపోవడంతో స్థానికులు, ప్రయాణికులు ప్రతి రోజూ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బ్రిడ్జి నిర్మాణం 2025 నాటికే పూర్తి కావాల్సి ఉందని, అయితే, అసంపూర్తిగా నిలిచిన పనులతో ప్రమాదాలు జరుగుతున్నా యన్నారు. ఉదయం, మధ్యాహ్నం, సాయంత్రం వేళల్లో ఈ ప్రాంత ంలో ఉంటున్న ట్రాఫిక్‌తో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని, బయటకు వెళ్లి ఏ పనీ చేయలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జాతీయ రహదారి జయలలితా గార్డెన్ ముందు గల దారి గుంతలు పడిందని, ఇక్కడ ట్రాఫిక్ జామ్ అవుతోందని, జాతీయ రహదారి గుంతలు పూడ్చడంలో నేషనల్ హైవే అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారని మండిపడ్డారు. నిలిచిపోయిన ఫ్లైఓవర్ పనులను పూర్తి చేయాలని, మాకూ మేడ్చల్ మెట్రో కావాలని, ప్ల కార్డులు చేత పట్టుకొని, నిరసన తెలుపుతూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో మెట్రో సాధన సమితి సభ్యులు, అఖిల పక్ష నేతలు భరత్ సింహారెడ్డి, సంపత్ మాధవరెడ్డి, సుధాకర్, సమ్మయ్య, మహిళలు, స్థానిక బస్తీ వాసులు పాల్గొన్నారు.


లబ్ధిదారులకు సీఎం సహాయ నిధి ఎల్‌ఓసీలను అందజేస్తున్న శ్రీనివాస్‌గౌడ్

పేదల వైద్యానికి సీఎంఆర్‌ఎఫ్ అండ

- కూన శ్రీనివాస్‌గౌడ్

షాపూర్‌నగర్, నవంబర్ 23(ఆంధ్రజ్యోతి): పేదల వైద్యానికి సీఎంఆర్‌ఎఫ్ కొండంత అండగా నిలుస్తోందని కేకేఎం ట్రస్ట్ చైర్మన్, మాజీ ఎమ్మెల్యే సోదరుడు కూన శ్రీనివాస్‌గౌడ్ అందజేశారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన గార్లె శ్రీనివాస్, షాదన్ మస్రత్, ఎ.సావిత్రి, తాసీన్ బేగంలకు ఇటీవల అనారోగ్యానికి గురై ఆసుపత్రిలో చికిత్స చేయించుకున్నారు. పేదలైన తమను ఆదుకోవాలని మాజీ ఎమ్మెల్యేను కలవడంతో ఆయన సీఎంఆర్‌ఎఫ్‌కు దరఖాస్తు చేయించారు. ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి వారికి మొత్తం రూ.2 లక్షలు మంజూరయ్యాయి. ఇందుకు సంబంధించిన ఎల్‌ఓసీ పత్రాలను లబ్ధిదారులకు కూన శ్రీనివాస్‌గౌడ్ ఆదివారం షాపూర్‌నగర్‌లో అందజేశారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



క్యాడెట్స్‌తో కలిసి వార్షికోత్సవంలో పాల్గొన్న మేజర్ జనరల్ అజయ్‌మిశ్రా, కమోడోర్ నర్సింగ్ సైలానీ


వార్షికోత్సవంలో గుర్రపు స్వారీ చేస్తున్న క్యాడెట్‌తో మాట్లాడుతున్న మేజర్ జనరల్ అజయ్‌మిశ్రా

ఘనంగా ఎన్‌సీసీ 78వ వార్షికోత్సవం

అల్వాల్, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి): ఎన్‌సీసీ ఆంధ్రప్రదేశ్, తెలంగాణ డైరెక్టరేట్ ఆధ్వర్యంలో ఆదివారం మెహిదీపట్నం గారిసన్ గ్రౌండ్స్‌లో ఎన్‌సీసీ 78వ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి హాజరైన అతిథులకు జాతీయ జెండాలు చేత పట్టుకుని గుర్రపు స్వారీ చేస్తూ స్వాగతం పలికారు. ముఖ్య అతిథిగా హాజరైన మేజర్ జనరల్ అజయ్‌మిశ్రా క్యాడెట్స్ నుద్దేశించి ప్రసంగించారు. యువతను తీర్చిదిద్దడంలో ఎన్‌సీసీ కీలక పాత్రను పోషిస్తుందన్నారు. ఎన్‌సీసీ క్యాడెట్లు ఐక్యత, క్రమశిక్షణ, క్రీడాస్ఫూర్తితో పాటు ధైర్యం, దృఢత్వాన్ని పెంపొందించుకోవాలన్నారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో యువ క్యాడెట్స్ సాధించిన విజయాలతో పాటు పురస్కారాలను కూడా ఆయన ఈ సందర్భంగా ప్రస్తావించారు. ఎన్‌సీసీ డిప్యూటీ డైరెక్టర్ జనరల్ కమోడోర్ నర్సింగ్ సైలానీ మాట్లాడుతూ, ప్రతి వ్యక్తి జీవితంలో క్రమశిక్షణ ఎంతో అవసరమని, దేశ యువతను తీర్చిదిద్దడంలో ఎన్‌సీసీ ఎంతో కృషి చేస్తున్నదని అన్నారు. ఆల్ ఇండియా స్థాయిలో నిర్వహించిన శిబిరాల్లో క్యాడెట్స్ కీలక విజయాలను సాధించారని ఆయన కొనియాడారు.


రోడ్డుపై ఉన్న మురుగునీరు

రోడ్డుపై మురుగుతో అవస్థలు

గాజులరామారం, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి): భూగర్భ డ్రైనేజీ పైప్‌లైన్ నుంచి మురుగునీరు రోడ్డుపైకి రావడంతో స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. గాజులరామారం డివిజన్ మహదేవ పురం వార్డు ఆఫీస్ ముందు రోడ్డులో మూడు నెలలుగా డ్రైనేజీ నీరు ఇళ్ల చుట్టూ పేరుకుపోయి ఉండటంతో స్థానికులు దుర్వా సనతో కాలం వెళ్లదీస్తున్నారు. అభివృద్ధి పనుల పేరుతో రోడ్లను ఇష్టమొచ్చినట్లు తవ్వించిన అధికారులు... డ్రైనేజీ పైప్‌లైన్ పగులగొట్టి పనులను ముగించుకుని వెళ్లిపోయారు. దీంతో మురుగు నీరంతా రోడ్లపైకి చేరి దుర్వాసన వస్తోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి మురుగునీరు పైప్‌లైన్ల నుంచి సాఫీగా వెళ్లేలా చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.